ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 09.06.2026 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. మహిళా శక్తి మహా సభలో మహిళ సంఘాలు నిర్వహించే 553 బస్సులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు.

2. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని విద్యుత్, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని ఉప ముఖ్యమంత్రి మల్లు భ ట్టి విక్రమార్క తెలిపారు.

3. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తూ , కేంద్రంపై తప్పుడు ఆరోపణలు చేస్తోందని బీజేపీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు విమర్శించారు.

4. నైరుతి రుతుపవనాలు రేపటి కల్లా తెలంగాణ వ్యాప్తంగా విస్తరిస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. హైదరాబాద్‌లో ని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తోంది.

**ముఖ్యమంత్రి సభ**

ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా మండల మహిళా సమాఖ్యల ఆధ్వర్యంలో నిర్వహించే 553 బస్సులను పరేడ్ గ్రౌండ్స్ వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించా రు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో మహిళా శక్తి మహా సభ కాసేపటి క్రితం ప్రారంభమైంది. ఈ మహాసభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై.. మహిళా సంఘాల రుణ పరిమితిని 5 లక్షల నుండి 10 లక్షల రూపాయలకు పెంచుతూ కీలక ప్రకటన చే శారు. అలాగే , మహిళా సంఘాలకు 500 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కులను , ఆర్టీసీ అద్దె బస్సుల చార్జీల కింద 20 కోట్ల రూపాయల పైచిలుకు చెక్కులను పంపిణీ చే శారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ...

బైట్ ... రేవంత్ రెడ్డి

**డెస్క్**

**భట్టి విక్రమార్క**

భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని , ప్రజల డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఈరోజు జనగామ జిల్లా , పల్లగుట్ట గ్రామంలో స్థానిక శాసనసభ్యులు కడియం శ్రీహరి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో భట్టి మాట్లాడారు. తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో 60 కోట్ల పైగా విలువ గల నూతన విద్యుత్ సబ్ స్టేషన్లకు భట్టి విక్రమార్క ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు.

పిటిసి, జనగామ

**ఎస్. రాంచందర్ రావు**

రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తూ, కేంద్రంపై తప్పుడు ఆరోపణలు చేస్తోందని తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు విమర్శించారు. ధాన్యం కొనుగోళ్లలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని , బీజేపీ పోరాటాల తర్వాతే కొనుగోళ్లు వేగవంతమయ్యాయని పేర్కొన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలు , డిక్లరేషన్ల హామీలను అమలు చేయడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విఫలమయ్యారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి, జాతీయ రహదారుల విస్తరణకు వేల కోట్లు కేటాయిస్తోందని చెప్తూ.. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు లోపాయికారీ ఒప్పందాలతో బీజేపీపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు.

డెస్క్

**ప్రధానమంత్రి ముఫ్త్ బిజిలి సూర్యఘర్ యోజన**

ప్రధానమంత్రి ముఫ్త్ బిజిలి సూర్యఘర్ యోజన పథకం ములుగు జిల్లాలో విజయవంతంగా అమలు అవుతుంద ని జిల్లా రెడ్కో మేనేజర్ గంధం రాజేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆకాశవాణితో మాట్లాడుతూ...

**బైట్ ... గంధం రాజేందర్, ములుగు జిల్లా రెడ్కో మేనేజర్**

పిటిసి, ములుగు

**సురక్షిత మాతృత్వ అభియాస్**

ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ పథకాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నారు. మాతృ , శిశు మరణాలను

తగ్గించడమే లక్ష్యంగా ప్రతి నెల 9వ తేదీన గర్భిణీలకు ఉచితంగా రక్త , మూత్ర పరీక్షలు, అల్ట్రా సౌండ్ స్కానింగ్ నిర్వహిస్తున్నట్లు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ యామిని ఆకాశవాణికి తెలుపుతూ...

బైట్ ... డాక్టర్ యామిని

పిటిసి, ఖమ్మం

**పొంగులేటి**

భద్రాద్రి కొత్తగూడెం, జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈరోజు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొన్నా రు. కొమురం భీమ్ అర్బన్ ఎకో పార్క్ , 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులకు కూడా మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడుతూ...

బైట్ ... పొంగులేటి

పిటిసి, భద్రాద్రి కొత్తగూడెం

**ఉత్తమ్‌కుమార్ రెడ్డి**

ఇప్పటి వరకు 147 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. ఇన్ని టన్నుల ధాన్యం సేకరణ దేశంలోనే రికార్డు అని అన్నారు. 35 వేల 77 కోట్లు రైతుల ఖాతాలో వేశామని చెప్పారు. దేశంలో పండే వరిలో 61 శాతం తెలంగాణ నుంచే వస్తుందని తెలిపారు. పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు ఒక లక్షా 35 వేల కోట్లు ఇచ్చిందని , తాము రెండేళ్లలోనే రైతులకు లక్ష కోట్లు ఇచ్చామని చెప్పారు.

డెస్క్

**వాతావరణం**

నైరుతి రుతుపవనాలు తెలంగాణలో విస్తరిస్తూ జోగులాంబ గద్వాల జిల్లాను తాకాయి. రేపటి కల్లా రాష్ట్ర మంతటా ఇవి విస్తరిస్తాయని , ఉత్తరప్రదేశ్ నుంచి కోస్తాంధ్ర వరకు ద్రోణి కొనసాగుతోందని వాతావరణ శాఖ తెలిపింది. దీని ప్రభావంతో ఈరోజు, రేపు పలు జిల్లాల్లో గంటకు 50 కిలో మీటర్ల వేగంతో ఈదురుగాలులు, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో ఎల్లో అలర్ట్ జారీ చేశారు. జూన్ 14 వరకు తేలికపాటి వర్షాలు కురుస్తాయని పేర్కొన్నారు. కాగా , గత 24 గంటల్లో సూర్యాపేట జిల్లా పెద్దవీడులో అత్యధికంగా 11.1 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.

పిఎన్

**భారీ వర్షం**

హైదరాబాద్‌లో ఉదయం నుంచి ఉక్కపోత, ఎండలు ఈ సాయంత్రానికి వాతావరణం మారిపోయింది. నైరుతి రుతుపవనాల రాకతో నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో జోరు వాన పడుతోంది. నాచారం, మల్లాపూర్, తార్నాక, హబ్సిగూడ, గచ్చిబౌలి, మాదాపూర్, హైటెక్ సిటీలో కురిసిన వర్షంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

డెస్క్

**జాతీయ లోక్ అదాలత్**

తెలంగాణ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా హైకోర్టుతో సహా అన్ని కోర్టుల్లో ఈనెల 20వ తేదీ న 2వ జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. దీని

ద్వారా వివిధ రకాల సివిల్  , క్రిమినల్, తదితర కేసులను పరస్పర అంగీకారంతో త్వరితగతిన పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ కేసులను పరిష్కరించుకోవాలని కోరారు.

పిటిసి, వరంగల్

**హరీశ్ రావు**

మహిళలను కోటీశ్వరులుగా చేస్తామంటున్న  ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ముందు రెండు నెలలుగా జీతాలు అందక ఇబ్బంది పడుతున్న          62 వేల మంది అంగన్వాడీల వేతనాలు చెల్లించాలని మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అంగన్వాడీల వేతనాలను దేశంలోనే అత్యధికంగా పెంచిందని గుర్తుచేశారు. ఎన్నికల ముందు వేతనాలు     18 వేల రూపాయలకు పెంచుతామని ఇచ్చిన హామీ కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని సూచించారు.

డెస్క్